**0102 (New Syllabus)** **A**

Total No. of Questions – 16

Total No. of Printed Pages – 4

Regd. No. | | | | | | | | | | |

## Part – II

## TELUGU, Paper – I

## (Second Language)

Time : 3 Hours] [Max. Marks : 100

సూచన : (i) ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.

(ii) ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.

**I.** ఈ కింది పద్యాలలో ఒకదానికి పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. (1 × 6 = 6)

1. ధనవతితో దరిద్రునకు ...................... దానొడగూడ నేర్చునే.
2. ఏమి తపంబు సేసెనొక ...................... లెంతవారలున్.
3. నీరముతప్తలోహమున ...................... గొల్చువారికిన్.

**II.** ఈ కింది ప్రశ్నలలో ఒకదానికి **20** పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. 'మిత్ర ధర్మం' పాఠ్యభాగ సారాంశం వివరించండి.
2. దున్న ఇద్దాసు జీవితం–తాత్త్వికతను సమగ్రంగా వివరించండి.
3. 'నా పేరు ప్రజాకోటి' కవితలో దాశరథి అందించిన సందేశాన్ని తెలియజేయండి.

**III.** ఈ కింది ప్రశ్నలలో ఒకదానికి **20** పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. 'బతుకమ్మ' పండుగ వెనుక ఉన్న ఆచార సంప్రదాయాలను వివరించండి.
2. ప్రాచీన సాహిత్యంలో జీవకారుణ్య భావాలను తెలియజేయండి.
3. 'తెలంగాణా జాతీయాలు' పాఠ్యాంశంలోని ఏవేని ఐదు జాతీయాలను సోదాహరణంగా వివరించండి.

**IV.** ఈ కింది ప్రశ్నలలో రెండింటికి **20** పంక్తులలో సమాధానం రాయండి. (2 × 4 = 8)

1. గొల్ల రామవ్వ ఉద్యమకారుడిని ఏ విధంగా రక్షించింది ?
2. స్నేహలతాదేవి ఎదుర్కొన్న సమస్యల్ని చర్చించండి.
3. గొల్ల రామవ్వ సంభాషణల్లోని ఔన్నత్యాన్ని విశ్లేషించండి.
4. 'ఇన్సానియత్' కథలోని సందేశాన్ని చర్చించండి.
5. స్నేహలతాదేవి ఆత్మవిశ్వాసాన్ని వివరించండి.

www.eenadupratibha.net

**V.** ఈ కింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. **(2 × 3 = 6)**

1. నారాజ్యభోగంబులు నీవుననుభవింవనర్హుండ
2. గోవింద దర్శనోత్సాహియగుచు
3. నిన్ను భజనచేసెడి వారికి వరమసుఖము
4. సోహమే తన సొమ్మయా
5. వెనక్కునడిచే వారిని వెక్కిరించు కోర్కిలేదు

**VI.** ఈ కింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **(2 × 3 = 6)**

1. ఎవరెవరి మధ్య 'సఖ్యత' కుదరదని ధ్రువదుడు చెప్పాడు ?
2. శ్రీకృష్ణుడు కుచేలుడిని ఏవిధంగా ఆదరించాడు ?
3. బలిష్ఠునికే బంధు సహాయం అందుతుందని ఎలా చెప్పవచ్చు ?
4. 'ఆగం' కాకుండా జీవించాలంటే ఏం చేయాలి ?
5. యుద్ధానికి సంబంధించి దాశరథి అభిప్రాయాలను తెలుపండి.

**VII.** ఈ కింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **(2 × 3 = 6)**

1. అన్నదాన ప్రాముఖ్యతను తెలుపండి.
2. బొడ్డెమ్మ ఆట గురించి రాయండి.
3. "బట్ట కాల్చి మీద వేయుట" అంటే ఏమిటి ?
4. ధనవంతులు తమ అధికార బలాన్ని దేనికి ఉపయోగించాలి ?
5. అష్టాంగ హృదయం ఏమని ప్రబోధిస్తుంది ?

**VIII.** ఈ కింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. (పాఠ్యాంశ కవులు/రచయితలు) **(2 × 3 = 6)**

1. పోతన గురించి తెలుపండి.
2. నన్నయభట్టు గురించి తెలుపండి.
3. రావి ప్రేమలత రచనలను తెలుపండి.
4. సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య సేవను వివరించండి.
5. దాశరథి కవితా సంపుటాలను తెలియజేయండి.

**IX.** ఈ కింది వానిలో ఐదింటికి ఏకపద/వాక్య సమాధానం రాయండి. (పద్య భాగం నుండి) **(5 × 1 = 5)**

1. నన్నయ ఎవరి ఆస్థాన కవి ?
2. అశ్వత్థామ ఎవరి కుమారుడు ?
3. సంస్కృత భాగవతాన్ని ఎవరు రచించారు ?
4. కుచేలుడికి మరోపేరు ఏమిటి ?
5. నృసింహ శతకకర్త ఎవరు ?



www.eenadupratibha.net

6. నజ్జనుడి పలుకులు ఎలాంటివి ?

7. దున్న ఇద్దాను తల్లిదండ్రుల పేర్లు తెలుపండి.

8. కనురెప్పపాటులో పోయేది ఏమిటి ?

9. దాశరథి ప్రసిద్ధ నినాదమేది ?

10. కాలాన్ని కవి దేనితో పోల్చాడు ?

**X.** ఈ కింది వానిలో ఐదింటికి ఏకపద/వాక్య సమాధానం రాయండి. (గద్య భాగం నుండి) **(5 × 1 = 5)**

1. సంస్కృత సాహిత్యంలో ఆది కావ్యమేది ?
2. ఆచార్య రవ్వా శ్రీహరి సంస్కృత అనువాద రచనలేవి ?
3. గుమ్మడికాయ, గుమ్మడిపూవు దేనికి సంకేతాలు ?
4. బతుకమ్మ పాటలోని పల్లవులు ఏవి ?
5. జాతీయాలలో ఏ చరిత్ర కళ్ళకు కట్టినట్లుంటుంది ?
6. "లొల్లిలో లొల్లి" జాతీయం ఆధారంగా ఒక వాక్యం రాయండి.
7. బొంబాయిలో మహిళా విద్యాపీఠం ఎవరు స్థాపించారు ?
8. 'సర్ ట్రెంచి' ఎవరు ?
9. రాజాబహద్దుర్ కాలంలో 'వృద్ధాశ్రమాలు' ఎక్కడెక్కడ కలవు ?
10. తెలుగు స్త్రీల ముగ్గులపై రావి ప్రేమలత రాసిన గ్రంథం పేరేమిటి ?

**XI.** ఈ కింది వానిలో ఒకదానికి సమాధానం రాయండి. **(1 × 5 = 5)**

1. బదిలీ పత్రము ఇప్పించుట గురించి కళాశాల ప్రధానాచార్యుల వారికి లేఖ వ్రాయండి.
2. మీ కళాశాల నుండి వెళ్ళిన విహారయాత్ర గురించి తల్లిదండ్రులకు లేఖ వ్రాయండి.
3. మీ క్షేమ సమాచారాలు తెలుపుతూ మీ స్నేహితులకు లేఖ వ్రాయండి.

**XII.** ఈ కింది పదాలలో నాల్గింటిని విడదీసి, సంధిపేరు, సూత్రం రాయండి. **(4 × 3 = 12)**

| | | | |
|---|---|---|---|
| 1. వేదాధ్యయనంబు | 2. అదెట్లు | 3. సామ్మయా | 4. విద్యోపదేశం |
| 5. గతమంత | 6. అఖిలార్థి | 7. స్వాగతం | 8. కురియకుండునే |
| 9. మహోగ్ర | 10. భ్రమలన్ని | | |

**XIII.** ఈ కింది పదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. **(4 × 2 = 8)**

| | | | |
|---|---|---|---|
| 1. గురువచనం | 2. తల్లిదండ్రులు | 3. వేయేండ్లు | 4. మురసంహారుడు |
| 5. పుత్రలాభం | 6. చూతఫలము | 7. ప్రియభాషలు | 8. ద్వారకానగరంబు |
| 9. దివ్యబాణం | 10. అజ్ఞానం | | |



www.eenadupratibha.net

**XIV.** ఈ కింది ప్రశ్నలలో ఒకదానిని గురించి వ్యాసం రాయండి. **(1 × 5 = 5)**

1. యువత–జీవన నైపుణ్యాలు
2. జాతీయ విపత్తులు
3. తెలంగాణ చారిత్రక సాంస్కృతిక వైభవం

**XV.** ఈ కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. **(5 × 1 = 5)**

1. Imagination rules the world.
2. A picture is a poem without words.
3. Sometimes, later becomes never do it now.
4. Don't judge book by its cover.
5. I completed reading the book yesterday.

**XVI.** ఈ కింది వ్యాసాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **(5 × 1 = 5)**

ఆంగ్ల సాహిత్య ప్రభావంతో వచ్చిన ప్రక్రియ నవల. ఆంగ్లంలో 'novel' అనే పదం నుండి 'నవల' పుట్టింది. అయితే నవల పదానికి మూలం సంస్కృతంలో కనిపిస్తుందని కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి 'నవాన్ విశేషాన్‌లాతి గృహ్ణాతీతి నవలా' అంటూ 'కొత్త విశేషాలు తెలిపేది నవల' గా నిర్వచించాడు. 1872 కాలంలో నవలను 'వచన ప్రబంధము' అనే పేరుతో పిలుచుకున్నారు. దీనికి సమర్థనగా కందుకూరి వీరేశలింగం 'తెలుగులో మొదటి వచన ప్రబంధమును నేనే చేసితిని' అని ప్రకటించుకున్నాడు. 'తెలుగులో తొలి నవల ఏది ?' అనే విషయంలో పరిశోధకుల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నాయి. 1872 లో గోపాలకృష్ణమశెట్టి 'శ్రీరంగరాజ చరిత్రము' నవల వెలువడింది. 'శ్రీరంగరాజ చరిత్రము' లో నవలా లక్షణములు లేవనే అభిప్రాయాలతో 'రాజశేఖర చరిత్ర' నే తొలి నవలగా అందరూ అంగీకరించారు. ఈ నవలకు 'వివేకచంద్రిక' అనే మరోపేరు ఉంది. ఇది ఆంగ్లంలో ఆలివర్ గోల్డ్‌స్మిత్ రాసిన 'వికార్ ఆఫ్ వేక్‌ఫీల్డ్' అనే ప్రసిద్ధ నవలకు అనుకరణ.

రచనా కాలంలోని 'వాస్తవికాలనే జీవితాచార వ్యవహారాలను చిత్రించేది నవల' అని 'తెలుగు నవలా పరిణామం' గ్రంథంలో బొడ్డపాటి కుటుంబరావు, 'వ్యక్తుల జీవితాన్ని ప్రధానంగా తీసుకుని సాంఘిక జీవితాన్ని స్ఫురింపజేసే సాహిత్య ప్రక్రియ నవల' అని ఆర్.ఎస్. సుదర్శనం నిర్వచించారు. కథ సంఘటన చుట్టు తిరిగితే, నవల అనేక జీవితాల చుట్టు తిరుగుతుంది. కథకు సంక్షిప్తత ప్రాణమయితే, నవల విస్తృతమైన వివరణలతో నడుస్తుంది. కథ, కథావస్తువు, ఇతివృత్త నిర్వహణ, పాత్రలు, పాత్రోచిత సంభాషణలు, సంఘటనలు, సన్నివేశం, నేపథ్యచిత్రణ, మంచి ఎత్తుగడ, అర్థవంతమైన ముగింపు మొదలైన లక్షణాలతో, పద్ధతులతో నవల పఠితల్ని ఆకర్షితుల్ని చేస్తుంది.

ప్రశ్నలు :

1. కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి నవలను ఏవిధంగా నిర్వచించాడు ?
2. 'మొదటి వచన ప్రబంధము నేనే రాసానని' ఎవరన్నారు ?
3. తెలుగులో తొలి నవల ఏది ?
4. 'తెలుగు నవలా పరిణామం' గ్రంథకర్త ఎవరు ?
5. నవల దేని చుట్టూ తిరుగుతుంది ?

www.eenadupratibha.net